# ఆంధ్రప్రదేశ్ రివైజ్డ్ పెన్షన్ రూల్స్ -1980

జివో(పి) నెం. 88, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ (ఫైనాన్స్ వింగ్)
పి.ఎన్.సి. డిపార్ట్‌మెంట్, తేది 26-1-1980.

జివో(పి) నెం. 88, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ (ఫైనాన్స్ వింగ్) పి.ఎన్.సి. డిపార్ట్‌మెంట్, తేది 26-1-1980. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ వయస్సు 60 సం॥లకు పెంచబడినది (G.O. Ms. No. 63 Fin., Dt. 27-06-14)

**పెన్షన్ :** రిటైరైన ఉద్యోగులకిచ్చు జీవన భృతియే పెన్షన్.

**పెన్షన్ వివిధ రకములు**

**రిటైరింగ్ పెన్షన్ :** 20 సంవత్సరాలు సర్వీసు నిండిన ఉద్యోగి యొక్క కోరిక ప్రకారం రిటైర్ అగుటకు అనుమతించిన వారికిగాని 33 సం॥ల సర్వీసు నిండిన ఉద్యోగి అధికారిచేత కోరబడినపుడు రిటైరగు వారికి గాను యిచ్చు పెన్షన్‌ను రిటైరింగ్ పెన్షన్ అంటారు. రూల్ 42, 43.

**ఇన్‌వ్యాలిడ్ పెన్షన్ :** ఏ ఉద్యోగికైనా అనారోగ్యము వల్ల ఉద్యోగము చేయుటకు అనర్హుడైనప్పుడు యిచ్చు పెన్షన్‌ను ఇన్‌వ్యాలిడ్ పెన్షన్ అంటారు. రూల్ 37.

**కాంపన్సేషన్ పెన్షన్ :** ఏ ఉద్యోగికైనా తాను పనిచేయుచున్న సంస్థ లేక పోస్టు రద్దు అయినపుడు, ఆ ఉద్యోగికి తత్సమాన మైన ఉద్యోగము చూపలేకపోయినపుడు యిచ్చు పెన్షన్‌ను కాంపెన్సేషన్ పెన్షన్ అంటారు. రూల్ 38.

**కంపల్సరీ రిటైర్‌మెంట్ పెన్షన్ :** ఒక ఉద్యోగి 25సం॥ల సర్వీసు అనంతరం ప్రభుత్వంచే నిర్బంధంగా తొలగింప బడినపుడు ఆఉద్యోగికిచ్చుపెన్షన్‌ను కంపల్సరీ రిటైర్‌మెంట్ పెన్షన్‌అంటారు. రూల్ 39,40. G.O.Ms.No. 85, Fin.10-04-06 W.ef. 2006.

**కంపాషనేట్ అలవెన్స్ :** ప్రభుత్వంచే తొలగింపబడిన ఉద్యోగికి ప్రభుత్వం కనికరించి యిచ్చు బత్తెము.

**యాంటిసిపేటరీ పెన్షన్ అండ్ గ్రాట్యూటీ :** పెన్షన్ పేపర్స్ పంపినతర్వాత లేదా పెన్షన్ ఫారములు పంప లేకపోయినా కార్యాలయాధికారి అతడు చివరి తీసుకున్న జీతంలో యాంటిసిపేటరీ పెన్షన్ 90% పెంచబడినది. జి.ఒ.ఎం.ఎస్ 186 ఫైనాన్స్ తేది. 24/5/10

G.O. Ms. No. 134 Fin., Dt. 13-06-2009 పెన్షనర్లకు లామినేటెడ్ ఐడెంటిటీ కార్డు జారీ చేయడానికి ఉత్తర్వులు యివ్వబడెను.

**పెన్షన్ కమ్యూటేషన్ :**

58 సంవత్సరాలు నిండిన రిటైరు అయిన ఉపాధ్యాయుడు లేదా వాలంటరీ రిటైర్‌మెంట్ పొందిన ఉపాధ్యాయుడు తన పెన్షన్‌లో 40 శాతం అమ్ముకొనవచ్చును. జీ.వో.ఎం.ఎస్.నెం. 158 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్‌తేది (16.9.1999) దీనినే పెన్షన్ కమ్యూటేషన్ అంటారు. రిటైరైనసంవత్సరంలోపుగా సంబంధిత అధికారిగారికి దరఖాస్తు చేసుకోవాలి. సంవత్సరం దాటితే మెడికల్ టెస్టులు, అనేక వివరాలతో జాప్యం జరుగు తుంది.

| Age Next Birthday | Commu-tation Value | Age Next Birthday | Commu-tation Value |
|---|---|---|---|
| 41 | 9.075 | 54 | 8.678 |
| 42 | 9.059 | 55 | 8.627 |
| 43 | 9.040 | 56 | 8.572 |
| 44 | 9.019 | 57 | 8.512 |
| 45 | 8.996 | 58 | 8.446 |
| 46 | 8.971 | 59 | 8.371 |
| 47 | 8.943 | 60 | 8.287 |
| 48 | 8.919 | 61 | 8.194 |
| 49 | 8.881 | 62 | 8.093 |
| 50 | 8.846 | 63 | 7.982 |
| 51 | 8.808 | 64 | 7.862 |
| 52 | 8.768 | 65 | 7.731 |
| 53 | 8.724 | | |

1.7.2008-31.1.2010 మధ్య పదవీ విరమణ చేసినవారు పాత కమ్యూటేషన్ టేబుల్ మాత్రమే వాడవలెను.

కమ్యూటేషన్ మొత్తం నిర్ణయించుటకు ఈ క్రింది సూత్రము వర్తించును. కమ్యూటేషన్ చేయదలచిన పెన్షన్ మొత్తం×12× కమ్యూటేషన్ విలువ = కమ్యూటేషన్ మొత్తము.

**గ్రాట్యుటీ నిర్ణయించు విధానము**

**సర్వీసు గ్రాట్యుటీ :** పదేళ్ళ క్వాలిఫయింగ్ సర్వీసు పూర్తిచేయకుండా పదవీవిరమణ చేసిన ఉపాధ్యాయుడు సర్వీసు గ్రాట్యుటీకి మాత్రమే అర్హుడు రూల్ 45.

జి.ఒ.ఎం.ఎస్. నెం.6 ఫైనాన్స్ (హెచ్.ఆర్.యం-V ఫైనాన్స్) శాఖ తేది.11-1-2016 ప్రకారం

గ్రాట్యుటీ 12.00.000లకు పెంచబడినది. పదవీ విరమణ పొందిన నాటికిగాని, మరణించినప్పటికి గాని డి.ఎ.తో+ బేసిక్ పే కలిపి ఎమోల్ మెంట్స్ బావించి గ్రాట్యుటీ లెక్కించవలెను. G.O.Ms.No. 51, dt.1-4-2011

చివర నెల జీతముతో ఏడాదికి 15 దినములు వంతున 16నెలల15దినములకు మించ కుండా గ్రాట్యూటీ చెల్లిస్తారు.

**డెత్ గ్రాట్యూటీ :** 5 సంవత్సరాలు క్వాలిఫయింగ్ సర్వీసు పూర్తి చేసి మరణిస్తే 18 ఏండ్ల సర్వీసు పూర్తి చేసినట్లుగా భావించాలి. లేదా 18 ఏండ్ల పైగా క్వాలిఫైడ్ సర్వీసు పూర్తిచేస్తే అతని క్వాలిఫైడ్ సర్వీసు కాలానికి గ్రాట్యూటీ చెల్లిస్తారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి/ఉపాధ్యాయుడు ఒక ఏడాది క్వాలిఫైడ్ సర్వీసు -పూర్తిచేసి మరణిస్తే (5 ఏండ్ల సర్వీసు పూర్తికాకుండా) 9 ఏండ్ల క్వాలిఫైయింగ్ సర్వీసు పూర్తిచేసిన వ్యక్తికి ఎంత గ్రాట్యూటీకి అర్హత వుందో అంత గ్రాట్యూటీ చెల్లిస్తారు. తన సర్వీసు చివరి నెల జీతంలో ప్రతి ఆరు మాసముల పీరియడ్‌కు 1/4 జీతం వంతున 66 రెట్లు చెల్లిస్తారు. చివరి నెల జీతానికి 16 1/2 రెట్లు లేదా గ్రాట్యూటీ చెల్లింపుల్లో జాప్యం జరిగితే జీ.వో. ఎం.ఎస్.నెం. 275 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ తేది 27.3.1994 ప్రకారం 80% ఏంటిసిపేటరీ గ్రాట్యూటీ పొందవచ్చును.

(1) 37 జీ.వో.ఎం.ఎస్.నెం. 35 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ 10.4.2000 ద్వారా సవరింపబడింది.

(2) జీ.వో. ఎం.ఎస్. నెం. 85 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్, 12.7.1999 ద్వారా ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయి లను పెన్షన్ బెనిఫిట్స్ నుండి రికవరీ చేయుటకు అవకాశం కల్పించబడింది.

(3) అంగవైకల్యం, మానసిక వైకల్యము గల సంతానానికి జీవితాంతం కుటుంబ పెన్షన్ చెల్లిస్తారు.

మెమో నెం. 42885/81/ఎ2. పెన్షన్ ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ తేది : 26.5.2000.

(4) రిటైరుమెంటు రోజు తరువాతి రోజు ఇంక్రిమెంటు తీసికొనే రోజైతే, నోషనల్ ఇంక్రిమెంటు మంజూరు చేసి పెన్షన్ లెక్కిస్తారు.

1) జీ.వో.ఎం.ఎస్.నెం. 235 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ తేది 27.10.98.

2) మెమో నెం. 3670/48/ఎ2 పెన్షన్/99 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ 15.3.2000.

(5) కంపల్సరీ రిటైరుమెంటు పొందిన ఉద్యోగులకు పెన్షన్ కమ్యుటేషన్‌కు అవకాశం కల్పించబడింది. జీ.వో.ఎం.ఎస్.నెం. 133 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ 17.4.2001.

(6) మండలపరిధిలో ఎంఇఓలు, ప్రభుత్వ పంచాయితీరాజ్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పెన్షన్ మంజూరు చేయు అధికారులు, G.O.Ms.No. 40, విద్య 7.5.2002.

(7) జీ.వో.ఎం.ఎస్.నెం.23 ఫైనాన్స్ తేది 22.6.2004 మేరకు వితంతువు/విడాకులు పొందిన కుమార్తెలను డిపెండెంట్ పేరంట్ అని 'కుటుంబం'లో నిర్వచించబడినది. వారికి ఫ్యామిలీ పెన్షన్‌కు అర్హత కల్పించబడింది.

G.O.Ms.No. 231, Fin. Plg. dt. 8-8-08 మేరకు విధవరాలు లేదా విడాకులు తీసుకున్న కుమార్తె జీవిత పర్యంతం కుటుంబ Pension కు అర్హురాలు.

G.O.Ms.No. 86, Fin. 7-7-08 మేరకు Pension / Pensioner spouseకి Bankలో joint A/c open చేయడానికి అవకాశం కల్పించినది.

G.O.Ms.No. 238, Fin. 16-8-08 మేరకు Death relief Non-govt. పెన్షనర్‌కు కూడా వర్తించును.

(8) పెన్షనరు పునర్వివాహం చేసుకొంటే ఆ భార్యకు కూడా కుటుంబ పెన్షన్ అనుమతించబడుతుంది. G.O.Ms. No. 335 Fin&Plg. 15.9.1993, G.O.Ms.No. 236 Fin. 28.5.1994, G.M.No.60661/155/A2/Pen I/96 dt. 2.11.97.

(9) జీ.వో.ఎం.ఎస్.నె. 664 తేది 7.10.2004 ద్వారా పెన్షన్ రూల్ 9 సవరించబడినది. పెన్షన్ లేదా గ్రాట్యూటీ లేదా రెండింటిని శిక్షపడిన పెన్షనర్ నుండి నిలుపుదల చేయుట గాని లేదా ఉపసంహరించడానికి అవకాశము కల్పించబడినది.

10. జి.ఒ.ఎం.ఎస్. 51 ఫైనాన్స్(హెచ్.ఆర్.యం VI పెన్షన్) డిపార్ట్‌మెంట్ తేది. 8.5.2015లో 16 రూల్ ప్రాప్తికి మినిమమ్ పెన్షన్ రూ. 6.500/- ఆర్థిక లాభం 2.6.2014 నుండి.

ఆర్థిక సహాయము 3350/-కు బదులు 6500/- ఇస్తారు.(రూల్ 20)

## పెన్షన్

పదవీ విరమణ చేయునాటికి 10 సంవత్సరములు అంతకంటే ఎక్కువ సర్వీసు చేసిన వారికి పెన్షన్ యిస్తారు. చివరి నెల వేతనం×అర్థ సం॥ యూనిట్లు×1/2×1/66 సూత్రం ప్రకారం పెన్షన్ లెక్కిస్తారు. 20 సంవత్సరాలకు వాలెంటరీ రిటైర్‌మెంట్ కోరితే 5 సంవత్సరముల వెయిటేజిని సర్వీసు కాలమునకు కలిపి పెన్షన్ నిర్ణయిస్తారు.

## కన్సాలిడేటెడ్ పెన్షన్

జి.ఒ.ఎం.ఎస్. 51 ఫైనాన్స్(హెచ్.ఆర్.యం VI పెన్షన్)

డిపార్ట్‌మెంట్ తేది. 8.5.2015 ప్రకారం 1-7-2013 నాటికి పెన్షనర్లగా ఉన్నవారికి ఆనాటి బేసిక్ పెన్షను, దానిపై 63.344 శాతం డి.ఏ మరియు 43 శాతం ఫిట్‌మెంటునుకలిపి దగ్గరి రూపాయికి సవరించి కన్సాలిడేటెడ్ పెన్షన్‌గా నిర్ణయించడం జరిగింది.

**ఎ. క్వాంటమ్ ఆఫ్ పెన్షన్** 1) జి.ఒ.ఎం.ఎస్. 66 ఫైనాన్స్ (హెచ్.ఆర్.యం VI) డిపార్టుమెంట్ తేది. 12.6.2015 ప్రకారము వయసును బట్టి క్రింది విధంగా పెన్షన్ పెంచబడింది.

| వ.. నెం | వయస్సు | అడిషినల్ క్వాంటమ్ పెన్షన్ |
|---|---|---|
| 1 | 75 టు80 సం॥ | 15% బేసిక్ పెన్షన్ |
| 2 | 80 టు85 సం॥ | 20% ॥ |
| 3 | 85 టు90 సం॥ | 25% ॥ |
| 4 | 90 టు95 సం॥ | 30% ॥ |
| 5 | 95 టు100 సం॥ | 35% ॥ |
| 6 | 100 సం॥ పైన | 50% ॥ |

**బి. మెడికల్ అలెవెన్సు :**

పెన్షనర్లకు, కుటుంబ పెన్షనర్లకు మెడికల్ అలెవెన్సు 1.12.15 నుండి రు. 200/- నుండి రు. 300/-లకు పెంచబడింది. (జీ.ఓ.యం. యస్.నెం.189, ఆర్థిక తేది. 31-12-2015)

**సి. క్వాలిఫైయింగ్ సర్వీసు (రూల్ 6) :**

పదవీ విరమణ పొందిన వారికి వైటేజీ 3సం॥ నుండి 5సం॥ పెంచబడినది.

**ఫ్యామిలీ పెన్షన్ :**

ఉపాధ్యాయుడుగా వుంటూ లేక విరమణ పొందిన అనంతరం మరణిస్తే అతని కుటుంబమునకు యిచ్చునదే ఫ్యామిలీ పెన్షన్. సర్వీసులో వుండి మరణిస్తే మొదటి 7 సంవత్సరాలకు జీతములో 50% చొప్పున సగటు జీతాన్ని ఆ తర్వాత 30% కుటుంబ పెన్షన్ యిస్తారు. రిటైరు అయిన తర్వాత 65 సం॥లు వయసు లోపల మరణిస్తే 65 సం॥ల వయస్సు వచ్చు వరకు 50% అతను తీసుకుంటున్న పెన్షన్‌కు మించకుండాను, తర్వాత 30% ఫ్యామిలీ పెన్షన్‌ను యిస్తారు.

జి.ఒ.ఎం.ఎస్. 215 ఫైనాన్స్ తేది. 7.10.2010 ప్రాప్తికి ఫ్యామిలీ పెన్షన్ 2 కేటగిరిలుగా విభజింపబడినది.

కేటగిరి-ఎ. వితంతువు మరణించేంత వరకు చెల్లించబడును.

బి. పిల్లలు లేని వితంతవుకు ఫ్యామిలీ పెన్షన్‌ను పెండ్లయిన తరువాత కూడా చెల్లించబడును

ఇతర వనరులు వలన వచ్చిన ఆదాయము ఎక్కువగాని లేదా సమానంగాని యుంటే పెన్షన్ రద్దు చేయబడును

ప్రతి 6నెలలకు పెన్షనర్ తన ఆదాయ ధృవీకరణ పత్రము యివ్వవలెను.

**కేటగిరి 2 :**

అవివాహిత లేదా వితంతువు అయిన లేదా విడాకులు తీసుకున్న కుమార్తెలకు కేటగిరి-1లోని ఫ్యామిలీ పెన్షన్ అర్హతగల సభ్యులు లేని పక్షంలో మాత్రమే చెల్లింపు జరుగుతుంది.

శారీరకంగా లేదా మానసికంగా అశక్తులైన బిడ్డలు కేటగిరి-1లో కుటుంబ సభ్యులు మరియు మానసికంగా అశక్తులు కొడుకులు లేదా కూతుళ్ళు లేని సందర్భములో చెల్లింపబడును.

ఈ పెన్షన్ పుట్టిన తేదీ క్రమములో చెల్లింపబడును.

కనీసం పెన్షన్‌నుకు సరిపోయిన ఆదాయము వస్తే కేటగిరి-2లోని వ్యక్తులకు ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపబడదు.

పిల్లలు లేని విధవరాలు (మరణించిన ఉద్యోగి భార్య) పునర్వివాహము చేసుకున్నను పెన్షన్‌కు అర్హురాలు. అయితే ఆమె ఆదాయము పెన్షన్‌కు సమానంగా లేదా హెచ్చుగాయుంటే పెన్షన్ అర్హత కోల్పోతుంది. ఈమె ప్రతి 6 నెలలకు ఆదాయపు ధృవ పత్రము అధికారికి అందజేయాలి.

వితంతువు లేదా విడాకులు తీసుకున్న కుమార్తె సదరు ఉద్యోగి పదవీ విరమణ కాకముందు లేదా పదవీ విరమణ తరువాత వితంతువు లేదా విడాకులు తీసుకున్న ఫ్యామిలీ పెన్షన్‌కు అర్హులు. అయితే స్పౌస్‌కు అర్హత కలిగిన కుమారులు లేదా కుమార్తెలు లేని పక్షం లోనే ఆమెకు చెల్లించబడును.

1. శారీరక వికలాంగులైన పిల్లలు మైనర్లయితే వారికి మంజూరైన కుటుంబ పెన్షనును సంరక్షకునిద్వారా చెల్లించాలి.

2. కుటుంబ పెన్షనుకు అర్హులైన వికలాంగులైన సంతానానికి కుటుంబ పెన్షను మంజూరు చేయునప్పుడు అతని/ఆమె అంగవైకల్యం తన జీవన భృతిని సంపాదించుకోవడానికి వీలులేని స్థాయిలో ఉన్నదని మెడికల్‌బోర్డునుండి ధృవపత్రం పొందాలి. దీని ఆధారంగా పెన్షను మంజూరు అధికారి పెన్షన్ లబ్దిదారునియొక్క సంపాదనా సామర్థ్యాన్ని కుటుంబ పెన్షను మంజూరు చేయునపుడు ధృవ(Endorse)పరచాలి.

Sri Anjaneyulu PERUMA S.A.Teacher_ALUR_KURNOOL

3. మానసిక వికలాంగులైన సంతానం విషయంలో కుటుంబ పెన్షనును (1) ప్రభుత్వ ఉద్యోగి (2) పెన్షనరు (3) స్పౌజు (4) నేషనల్ ట్రస్టు చట్టం 1999 ప్రకారం స్థానిక కమిటీ (5) కోర్టు ఉత్తర్వులు ద్వారా నామినేట్ చేయబడిన సంరక్షకునికి చెల్లించాలి.
(జీ.వో. ఎం.ఎస్.నెం. 77 ఆర్థిక(HRM-V) తేదీ 12.5.2016)

4. కుటుంబ పెన్షనుకు అర్హతగల వికలాంగులైన కుమారుడు లేక కుమార్తె వారి వివాహానంతరం కూడా కుటుంబ పెన్షను పొందుటకు అర్హులు (జీ.వో. ఎం.ఎస్.నెం. 221 ఆర్థిక.(HRM-V) తేదీ 21.11.2016)

**25-5-1998కి ముందు రిటైరైనవారికి పెన్షన్ నిర్ధారణ**

జి.ఓ.యం.యన్.నెం.223 ఫైనాన్స్ (హెచ్.ఆర్.యం VI పెన్షన్) డిపార్ట్‌మెంట్ తేది. 15.12.2014 ప్రకారం 25-5-1998కి ముందు రిటైరై ఆనాటికి జీవించి ఉన్నవారికి పెన్షన్ నిర్ధారణకు 10 నెలలు సగటు మూలవేతనానికి బదులుగా చివరి మూలవేతనాన్ని పరిగణించడమైనది. 25-5-1998 నుండి వచ్చు బకాయిలను మూడు వాయిదాలలో (2015-16 మొదటి క్వార్టరులో, మూడవ క్వార్టరులో, 2016-17 మూడవ క్వార్టరులో,) చెల్లిస్తారు.

**గ్రాట్యూటీ అర్హత గలవారు**

గ్యాట్యూటీ ఉద్యోగికిగాని, అతను మరణించినపుడు అతను నామినేట్ చేసిన కుటుంబసభ్యులకు గాని యిచ్చెదరు.

**కుటుంబ సభ్యులు**

అనగా 1) భార్య లేదా భర్త, 2) కుమారులు, 3) అవివాహితులైన కుమార్తెలు, 4) వితంతు వులైన కుమార్తెలు, 5) 18 సంవత్సరముల లోపు వయసు కల తమ్ముళ్లు, 6) అవివాహితులైన చెల్లెండ్రు, 7) పెళ్ళయిన కుమార్తెలు, 8) చనిపోయిన కుమారుని పిల్లలు. పై కుటుంబ సభ్యులలో ఉద్యోగికి ఇష్టమైనవన్ని వాటాలు యివ్వ వలసిందిగా నామినేట్ చేయవచ్చు. వాటాలను శాతంలో చూపవచ్చు.

**ఇతర నిబంధనలు**

1) పెన్షన్ లెక్కించుటకు ఉద్యోగి చివర డ్రా చేసిన జీతంపై లెక్కకడతారు. రిటైరుమెంటుకు ముందు రెగ్యులర్ వేకెన్సీలో ప్రమోషన్ పొందితే చివరి జీతాన్ని పెన్షన్ నిర్ణయం చేయుడానికి అమాల్యూమెంటుగా తీసుకుంటారు. జీ.వో. ఎం.ఎస్.నెం. 67, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ శాఖ తేది. 25.5.98. 2) గ్రాట్యూటీ ఉద్యోగి చివరి నెలలో డ్రా చేసిన జీతంపై లెక్క కడతారు. 3) ఐచ్ఛికంగా రిటైరు కాదలచిన వారు కనీసం 20 సం॥ అర్హత గల సర్వీసు పూర్తిచేసి వుండాలి. 4) సర్వీసు కాలములో మంజూరు అయిన ఎక్స్ట్రార్డినరీ లీవులో 3 సం॥లు అర్హత గల సర్వీసుగా పరిగణిస్తారు. 5) డి.ఇ.ఓ. ఆఫీసులో పనిచేస్తున్న ఎన్.జి. ఓ.లు 4వ తరగతి ఉద్యోగులకు పెన్షన్ శాంక్షన్ అధికారిగా డి.ఇ.ఓ.ను హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపా ధ్యాయులకు, ఎన్.జి.ఓ.లకు సదరు హైస్కూలు హెడ్ మాష్టరు, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ ఉపాధ్యాయులకు ఎం.ఇ.ఓ లకు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్సు వారిని పెన్షన్ సాంక్షన్ అధికారు లుగా చేయడం జరిగింది. (జీ.వో.ఎం.ఎస్.నెం. 262 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ తేది. 23.11.98) 6) 1.7.1998-31.3.1999ల మధ్య పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు 1999 పేస్కేళ్లను అమలు చేస్తూ ఆ స్కేలుపై నోషనల్‌గా పెన్షన్ ఫిక్స్‌చేస్తూ 1.4.1999 నుండి ఆర్థిక ప్రయోజనం కల్పించ బడింది. (జీ.వో.ఎం.ఎస్.నెం. 206, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ తేది. 23.12.99, 7) పెన్షన్ గణనకు సగటు ఎమాల్యు మెంట్సు కట్టవలసిన సందర్భంలో 1.7.98 నాటి కరువు భత్యాన్ని కూడా లెక్కించాలి. (జీ.వో. ఎం.ఎస్.నెం. 4 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ తేదీ 27.1.2000) 8) పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లలో కానీ, అటానమస్ సంస్థల్లోగాని విలీనమైన పెద్ద మొత్తాలలో నిధులు పొందిన ఉద్యోగులకు పెన్షన్‌లోని కమ్యూటేషన్ భాగాన్ని రెస్టోరు చేసుకొను అవకాశం కల్పించబడింది. (జీ.వో.ఎం.ఎస్‌నెం. 168, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ తేది 5.10.99)

8) పెన్షన్ సమస్యల పరిష్కారమునకు పెన్షన్ అదాలత్

పెన్షన్ అదాలత్ G.O.Ms.No.61, dt. 25/3/06.Family pension, Service pension రెండు తీసుకొన్న వారికి D.A. రెండింటిలో ఏది లాభదాయకమో దానినే తీసుకొన వలెను. Cir.No. 18564/2004/ PSC/95, dt. 31-10-95.

1) పెన్షన్ నిబంధనలు కుటుంబం అనే విషయములో విడోవర్, విడాకుల కుమార్తె ఉద్యోగిపై ఆధారపడిన తల్లిదండ్రులు చేర్చబడ్డారు. జీ.వో.ఎం.ఎస్.నెం. 523 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ తేదీ 22.6.04.

ramanjaneyulu PERUMALLA SG teacher_ALUR KURNOOL

2) 1.9.2004 లేదా తరువాత చేరిన వారికి ఈ పెన్షన్ నిబంధనలు వర్తించవు.

9. ప్రభుత్వానికి పెన్షన్ ప్రయోజనాల నుండి ప్రభుత్వేతర Due (బాకీలు) రికవరీ చేయరాదు. Cir.memo.1469/62/ A1/10/2010.Fin.Dt.3/8/2010

10. క్రమశిక్షణ ప్రోసిడింగ్స్ ముగియక ముందు ఉద్యోగి మరణించిన పక్షంలో ఫ్యామిలీ పెన్షన్ అర్హత పొందు వ్యక్తి/ వారసులు.

11. గ్రాట్యుటీ చెల్లింపులకు ఉత్తర్వులు జారీ చేసిన గడువు కాలము 6 నెలలు బదులు 3 సం॥ల వరకు పొడిగించ బడినది. Go.92.Fin.13/5/2011

**పేమెంట్ ఆఫ్ ఎక్స్‌గ్రేషియో :**

a) Death While in duty: Exagratia. 1 lakh G.O.M.S 248 DT. 12.10.07.

b) Death in Election Duty:

ఎన్నికల విధులు నిర్వహిస్తుండగా మరణించిన వారికి 10లక్షలు మించకుండా ఎక్స్‌గ్రేషియా చెల్లించబడును. (జి.ఒ.ఎం.ఎస్. 317 జి.ఎ.డి. తేది. 7.7.2006

c) నక్సలైట్లు హింసలో మరణించిన ప్రభుత్వ సిబ్బందికి ఆర్థిక సహాయము యివ్వబడును. అసాంఘిక శక్తుల హింసలో మరణించిన వారికి ఆర్థిక సహాయం ఇవ్వబడును. జి.ఒ.ఎం.ఎస్. 510 తేది. 12.8.08

d) తీవ్రవాదుల హింసలో చనిపోయిన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకము కల్పించబడును. (జి.ఒ.504 తేది. 11.8.08)

e) తీవ్రవాదుల దాడిలో ఆస్థి నష్టము సంభవించిన 1.5 నుండి 3ల॥ ఉద్యోగులకు నష్టపరిహారముచెల్లిస్తారు. కాళ్ళు చేతులు అంగవైకల్యము పొందిన 2లక్షలు నష్టపరిహారము చెల్లిస్తారు. జి.ఒ.ఎం.ఎస్. 625 జి.ఎ.డి. తేది. 22/6/2001.

**అంత్యక్రియలు (దహన సంస్కారములు)**

ఎ. పెన్షనర్లు మరణించిన, పెన్షనరుకు ముందు స్పౌస్ మరణించిన దహన సంస్కారాలకు ఒక నెల పెన్షనుకు సమానమైన మొత్తము లేక కనిష్టముగా 15000/– చెల్లించబడును. (జీ.ఓ.యం. యస్.నెం.39, ఆర్థిక తేది. 8-3-2015)

బి. సర్వీసులో యుండి మరణించిన ఉద్యోగులకు అంత్యక్రియలు రూ. 15,000/- చెల్లించబడును. జీ.ఓ.ఎం.ఎస్. 91(జిఏడి) తేది. 13.4.16

ఫ్యామిలీ పెన్షనర్ మరణించిన వారసునికి రూ. 15,000 తక్కువ కాకుండా ఒక నెల పెన్షనుకు సమానమైన మొత్తము చెల్లించబడును. (జీ.ఓ.యం. యస్.నెం.39, ఆర్థిక తేది. 8-3-2015)

**కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్**

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ జీ.వో. ఎం.ఎస్. నెం. 655 ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ తేదీ22.9.2004న జారీ చేయబడినది.

తేది 1.9.2004న లేదా తరువాత ఉద్యోగములో చేరినవారు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కు అర్హులు. వారి జీతములో (పే+డి.ఎ.)లో 10% ఈ స్కీమ్‌కు చెల్లించాలి. అంతే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వము చెల్లించును. ఈ స్కీమ్ క్రింద ప్రతినెల జీతంనుండి ఈ డబ్బు మినహాయింపబడును. ఏ.జి. హైద్రాబాద్ ఈ లెక్కలను నిర్వహించును. స్కీమ్‌లో చేరిన వెంటనే నామినేషన్ యిచ్చుకొనే సదుపాయము కలదు. వివాహానంతరము నామినేషన్ మార్చు కొనవచ్చును. జీతం బిల్లుకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ చెందిన షెడ్యూల్డ్ జతపరచాలి. రికవరీ చేయని పక్షములో అందుకు కారణ ములు డ్రాయింగ్ అండ్ డిస్బర్‌సింగ్ అధికారి రికవరీ షెడ్యూల్డునకు జతపరచాలి. గవర్నమెంటు కంట్రిబ్యూషన్. ఉద్యోగి కంట్రిబ్యూషన్ ఏ.జి.గారు ప్రతి నెల పెన్షన్ ఫండ్‌కి బదిలీ చేస్తారు. శాఖలఅధినేతలు ఏ.జి. నుండి ఉద్యోగ ఇండెక్స్ నెంబర్లును పొందవలసి యుండును. ఈ ఇండెక్స్ నెంబర్లుకు సర్వీసు పుస్తకం మొదటి పేజీలో రికార్డు చేసి అటెస్ట్ చేయాలి. Cir. Memo No. 743 PSC/ 2009, ద్వారా ఏరియర్లు, డెత్ రిలీఫ్, ఫ్యామిలీ పెన్షన్స్, చట్టబద్ధమైన వారసులకు కుటుంబ పెన్షన్ చెల్లించుటకు ఉన్న పద్ధతి సవరించబడింది.

కంట్రిబ్యూటరీ పెన్షన్ చెల్లించుతూ మరణించిన ఉద్యోగులకు రివైజ్డు పెన్షన్ రూల్స్ 1980 మేరకు ప్రొవిజనల్ పెన్షన్ చెల్లించవలసియుండును. Cir. No. 30857/422/A1/Pen-1/2010, Fin.,Dt. 8-3-2010.

**ఆన్‌లైన్‌లో పెన్షన్ కొరకు దరఖాస్తు :**

పెన్షన్ మంజూరుప్రక్రియ వేగవంతం చేయుట మరింత సరళతరం చేయడానికి వీలుగా onlineలో ఎలక్ట్రానిక్ దరఖాస్తు విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోనికి తీసుకొచ్చినది. ఇకపై పదవీ విరమణ చేసిన ఉద్యోగులంతా onlineలోనే దరఖాస్తు చేసుకోవలసి యుండును. ఈ నూతన విధాన మార్గదర్శకాలను ప్రభుత్వం G.O. 228 ద్వారా విడుదల చేసింది. రాష్ట్ర ముఖ్య అకౌంట్ జనరల్ వెబ్‌సైట్‌లో ఈ దరఖాస్తు అందుబాటులో యుండును.

ఉద్యోగులు పదవీ0× విరమణ చేసిన వెంటనే వీలయినంత త్వరగా పెన్షన్ మంజూరు చేయుట, జి.పి.ఎఫ్. విత్ డ్రా దరఖాస్తు online భర్తీ చేయడం నూతన విధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. అయితే దీనికి తగిన ఏర్పాట్లు చేయనందున ఈ విధానం ఇంకా అమలులోకి రాలేదు.

GOVERNMNET OF ANDHRA PRADESH

ABSTRACT

PENSIONS - Contributory Pension Scheme - Extension of benefits of 'Retirement Gratuity and Death Gratuity' to the State Government employees covered by Contributory Pension Scheme (National Pension System) – Orders issued.

---

FINANCE (HR.V-Pension,GPF) DEPARTMENT

G.O.MS.No. 107 Dated: 29-06-2017

Read the following:

1. G.O.Ms No.653, Finance (Pension) Department, dt. 22.9.2004
2. O.M. No.7/5/2012, P&PW(F)/B, dated 26.8.2016 of Ministry of Personnel Public Grievances &Pensions, Department of Pension and Pensioners Welfare.
3. Representation of the President, A.P. Secretariat Association.
4. Representation of the Chairman, JAC of Employees, Teachers, Workers Associations.
5. Representation of the Chairman, JAC of Employees, Teachers, Workers and Retired employees Associations (AP JAC Amaravati).

ORDER:

In the G.O. 1st read above, the Contributory Pension Scheme was introduced with effect from 01.09.2004 to all state Government employees who are recruited on or after 01.09.2004. The employees covered under Contributory Pension Scheme are barred from the applicability of A.P. Revised Pension Rules 1980. Accordingly, employees covered under Contributory Pension Scheme are not eligible for benefit of gratuity.

2. In the reference 2nd above, the Government of India allowed the benefit of 'Retirement gratuity and Death gratuity' to the Government employees covered by National Pension System on the same terms and conditions, as are applicable to employees covered by Central Civil Service (Pension) Rules, 1972.

3. A large number of representations have been received from the respective Service Associations for grant the benefit of 'Retirement gratuity and Death gratuity' on the lines of orders issued by the Government of India to all the Government employees recruited on or after 01.09.2004 and covered by Contributory Pension Scheme.

(PTO)

4. After due consideration, it has now been decided that the Government employees covered by Contributory Pension Scheme (NPS) shall be eligible for benefit of 'Retirement gratuity and Death gratuity' on the same terms and conditions, as are applicable to employees covered by A.P. Revised Pension Rules 1980.

5. These orders are applicable to those Government employees who joined Government service on or after 01.09.2004 and are covered by Contributory Pension Scheme and shall take effect from the same date i.e. 01.09.2004.

(BY ORDER AND IN THE NAME OF GOVERNOR OF ANDHRA PRADESH)

HEMA MUNIVENKATAPPA
SPECIAL SECRETARY TO GOVERNMENT

To
All the Departments in the Secretariat
All the Heads of Departments
The Principal Accountant General (A&E), AP, Hyderabad.
The Principal Accountant General (G&SSA), AP, Hyderabad.
The Principal Accountant General (E&RSA) A.P.Hyderabad.
The Director of Treasuries &Accounts, AP,Ibrahimpatnam.
The Pay and Accounts Officer, A.P. Ibrahimpatnam.
The Director of State Audit, A.P., Ibrahimpatnam.
The Director of Works Accounts, AP, Ibrahimpatnam.
The Director of Insurance, AP, Ibrahimpatnam.
The Registrar, The judicature of High Court of AP&TS, Hyderabad.
The Secretary, APPSC.,Hyderabad.
All the District Collectors.
All the District Judges.
All the Chief Executive Officers of Zilla Praja Parishads.
All the District Treasury Officers.
All the Commissioners and Spl. Officers of Municipalities.
All the District Educational Officers.
All the Chief Executive Officers of Zilla Parishads of the Districts concerned.
All the District Panchayat Officers.
All the Secretaries of Agricultural Market Committee through Director of Marketing.
All State Autonomous Bodies through concerned Departments of Secretariat.
The Executive Officer, TTD, Tirupathi.
The Commissioner of A.P. V.V.P., Vijayawada.

(PTO)

The Presiding Officer, Labour Court, Hyderabad.
The International Telugu Institute, Tarnaka, Hyderabad.
The Chairman, A.P. Housing Board, Hyderabad.
The Managing Director, A.P. Pollution Control Board, Vijayawada.
The Chairman, Tribunal for Disciplinary proceedings, Hyderabad.
The Managing Director, A.P. GENCO/ TRANSCO, Vidyut Soudha, Vijayawada
The Commissioners of Municipal Corporation, Vijayawada, Greater Visakhapatnam, Kurnool, Rajahmundry, Guntur, Nellore, Kakinada, Eluru, and Kadapa and other Municipalities .
The Secretary, Tungabhadra Board, Hospet, Karnataka State.
The Resident Commissioner, AP Bhavan, No.1, Ashok Road, New Delhi.
All Registrars of Universities in Andhra Pradesh,
The Spl. Officer Institute of Administration, Hyderabad.
The Spl. Commissioner, A.P.Bhavan, Ashoka road, New Delhi.
The Pay and Accounts Officer, Thungabhadra Project, High level canal, Stage-I, Anantapur District.
The Director General, H.R.D Institute of A.P., Bapatla, Guntur District.
The F.A. & C.A.O., N.S. Project, Secretariat Buildings, Hyderabad.
The Director of Accounts, G.B.Project, Dowlaiswaram, E.G.District
The Director of Accounts, Srisailam Project, Kurnool.
The Asst. Pay and Accounts, Vamsadhara Project,Srikakulam District
The Director of Accounts Telugu Ganga Project, Cuddapah District
The Pay and Accounts Officer, Government of India, New Delhi.
The Member Secretary cum Treasurer AP Employees Welfare Fund, State Legislative Council, A.P. Secretariat buildings, Amaravati@ Velagapudi.

Copy to
All Recognised Service Associations.
SF/SC

//FORWARDED:: BY ORDER//

SECTION OFFICER